ప్రజాశక్తి

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



మచిలీపట్నంలో కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు, నాయకులు

నిర్మాణ కార్మికుల కన్నెర్ర

- మచిలీపట్నం, విజయవాడతోపాటు పలుచోట్ల ధర్నాలు
- సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, దొడ్డి దారిలో పక్కదారి పట్టించిన సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే తిరిగి బోర్డుకు జమ చేయాలని, కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం కృష్ణాజిల్లా మచిలీపట్నం, ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ, మైలవరం, చందర్లపాడు, విస్సన్నపేట, ఇబ్రహీంపట్నం, తిరువూరుల్లో ధర్నాలు నిర్వహించారు. ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ ఆందోళన

విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు, నాయకులు



(మిగతా 2లో)

తాగునీటి కొరత లేకుండా చర్యలు

డిఆర్‌సిలో కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి ఆదేశం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామీణ, నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా, వైద్యసేవలు శాఖామంత్రి, కృష్ణాజిల్లా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, చిత్రంలో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డికె.బాలాజీ తదితరులు

సూచించారు. కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ హాలులో వ్యవసాయం, ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, జల వనరుల శాఖ, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ తదితర అంశాలపై జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చెరువుల్లోని సిల్ట్ డ్రెయిన్లలోకి వదులుతున్నారని, దీంతో పలు సమస్యలు వస్తున్నాయని అన్నారు. చెరువుల యాజమాన్యాల అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి మరోసారి ఇటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యశాఖ అధికారులు స్థానిక శాసనసభ్యులకు తెలియపరచకుండా గ్రామ సభలు నిర్వహించటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రోటోకాల్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. కృష్ణాజిల్లాను అభివద్ధిలో మొదటి స్థానంలో నిలపడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందన్నారు. ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే కష్ణాజిల్లా మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం అన్నారు. అలాగే పదవ తరగతి ఫలితాల్లో గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించడం హర్షణీయమన్నారు. పంటల బీమా పథకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. పశు బీమా క్లైములు 95 శాతం పరిష్కరించటంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలో అభివద్ధి జరగాలంటే వ్యవసాయం, హార్టీకల్చర్, మత్స్యశాఖ ఇలా ప్రతి శాఖ సమగ్ర అభివద్ధికి పక్కా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. పి-4 విధానం ద్వారా బంగారు

(మిగతా 2లో)

నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై మంత్రులకు సిఐటియు, యూనియన్ నేతల వినతి

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యాన జిల్లా ఇన్చార్జి మంత్రి, కార్మిక కర్మాగారాలు బాయిలర్లు బీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం సమర్పించారు. కృష్ణాజిల్లా డిఆర్‌సి సమావేశానికి హాజరైన మంత్రులను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సిఐటియు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు కలిసి నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను వివరించారు. ముందుగా కృష్ణాజిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.



మంత్రులు సుభాష్, రవీంద్రలకు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు, యూనియన్ నేతలు నరసింహారావు తదితరులు

ఉగ్రవాదంపై ఐక్యపోరు

- కొవ్వొత్తుల ప్రదర్శనలు, నిరసనల్లో వక్తల పిలుపు
- ఉగ్రవాదుల చర్యను పసిగట్టడంలో, ప్రజలకు రక్షణ కల్పించడంలో కేంద్రం విఫలమైందని విమర్శ

ఉగ్రవాదంపై ఐక్యంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ గురువారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో సిపిఎం, సిపిఐ, జనసేన, బార్ అసోసియేషన్ల, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యాన వేర్వేరుగా కొవ్వొత్తుల ప్రదర్శనలు, నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ లెనిన్ సెంటరులో సిపిఎం ఆధ్వర్యాన కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. అనంతరం లెనిన్ సెంటర్, అలంకార్ సెంటర్ మీదుగా బీసెంట్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. సిపిఐ ఆధ్వర్యాన లెనిన్ సెంటరులోనే కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన వన్‌టౌన్ చిట్టూరి కాంప్లెక్, ఖాదర్ సెంటర్లలో నిరసనలు తెలిపారు. నందిగామలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. వైసిపి ఆధ్వర్యాన కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. జగ్గయ్యపేటలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. జనసేన ఆధ్వర్యాన విజయవాడ సాంబమూర్తి రోడ్డులో నిరసన దీక్ష చేపట్టారు. ఇబ్రహీంపట్నంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అలాగే కృష్ణాజిల్లా బంటుమిల్లిలో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యాన, గడ్డవల్లేరులో కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యాన, మచిలీపట్నంల, గుడివాడ, ఘంటసాల జనసేన ఆధ్వర్యాన నిరసన ప్రదర్శనలు చేపట్టారు. కాశ్మీర్ ఉగ్రవాదుల చర్యలను ఖండించాలని, ప్రజలకు రక్షణ కల్పించాలని, మతసామరస్యం వర్ధిల్లాలని, ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేశారు. విజయవాడలో జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శనలో సిపిఎం నాయకులు బాబూరావు మాట్లాడుతూ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఐక్యంగా ఎదుర్కోవడానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉన్మాదంతో అమాయక ప్రజలను, యాత్రికులను చంపటం తీవ్రంగా ఖండించాలన్నారు. మృతులకు జోహార్లర్పిస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారం రోజుల నుంచి పాకిస్తాన్ సైన్యాధికారి, కొన్ని ఉగ్రవాద గ్రూపుల వారు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నా...వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందాయో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యాత్రికులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)



విజయవాడ వన్‌టౌన్‌లో సిపిఎం ఆధ్వర్యాన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజలు

కౌలు రాదాయే....

- ఆరేళ్లుగా విమానాశ్రయ బాధిత రైతుల ఎదురుచూపు
- టిడిపి కూటమి అధికారంలోకి వచ్చినా ఫలితం శూన్యం

ప్రజాశక్తి-గన్నవరం

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం విమానాశ్రయం) విస్తరణకు భూములిచ్చిన రైతులు గత ఆరేళ్ళుగా కౌలు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. గన్నవరం ఎంఎల్ఎ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు వెళ్లి వినతి పత్రాలు ఇచ్చినా బాధిత రైతులకు పరిహారం రావడం లేదు. ఎవరికి వాళ్లు ఇదిగో చూద్దాం? చేద్దాం.. అంటున్నారే తప్ప రైతుల గోడు పట్టించుకోవడం లేదు. ఇంకా ఎన్నేళ్లు తిరగాలో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. విమానాశ్రయ విస్తరణ నిమిత్తం 2015లో గన్నవరం మండలం కేసరపల్లి, అజ్జంపూడి, బుద్ధవరం, అల్లాపురం, చిన్న అవుటపల్లిల్లో 850 ఎకరాలు తీసుకున్నారు. దీనికి ప్రతి ఫలంగా రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎకరానికి 1450 చదరపు గజాలు ఇచ్చారు. విమానాశ్రయ బాధిత రైతుల్లో కొందరికి అమరావతిలో 1000 చదరపు గజాల మేర రెసిడెన్షియల్ ప్లాట్, 450 చదరపు గజాల మేర కమర్షియల్ ప్లాట్ లాటరీ ద్వారా కేటాయించారు. కానీ రిజిస్ట్రేషన్ మాత్రం చేయలేదు. ఇంకా కొంతమందికి లాటరీ కూడా తీయలేదు. వారికి లాటరీ తీసి ప్లాట్లు కేటాయించి రిజిష్టరు చేసి, వాటిని అభివద్ధి చేసి ఇవ్వాల్సింది. అలాగే 2015 సెప్టెంబర్1 నుండి 2024 సెప్టెంబర్ 1 వరకు 10 సంవత్సరాలు వరకు వార్షిక కౌలు ఇంకా చెల్లించాల్సి ఉంది. ఈకౌలు మొత్తం అందక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్ కౌలు నగదును తమ ఖాతాల్లో జమ చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. మరోవైపు గన్నవరంలో ఉన్న సిఆర్‌డిఎ కార్యాలయాన్ని తీసివేశారు. ఈ కార్యాలయాన్ని మళీ ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అలాగే అమరావతి రైతులకు ఇచ్చినట్లే ఆరోగ్య కార్డులు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయించని కారణంగా కౌలు బకాయిలు నిలిచిపోయినట్లు అధికారులు చెబుతున్నారు.

సిపిఎం నాయకులు శాంతరాజు వర్ధంతి సభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సిపిఎం మొగలరాజపురం ప్రాంత నాయకులు, కెవిపిఎస్ జోనల్ కార్యదర్శి నంబూరి శాంతరాజు 7వ వర్ధంతి సభ మొగలరాజపురంలోని పార్టీ కార్యాలయం వద్ద గురువారం జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నటరాజు మాట్లాడుతూ శాంతరాజు సిపిఎం, కెవిపిఎస్ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని గుర్తుచేశారు. సిపిఎం సీనియర్ నాయకులు మురహరిరావు మాట్లాడుతూ శాంతరాజుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ శాంతరాజు కుటుంబంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం కాశ్మీరులో ఉగ్రదాడిని ఖండిస్తూ దాడిలో మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు స్టాలిన్, దావులూరి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా శాంతరాజు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మజ్జిగ పంపిణీ చేశారు.



టూరిజం ప్యాకేజీలపై అవగాహన

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలపై పర్యాటకులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. టూరిజం ప్యాకేజీపై పర్యాటక, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) అధికారులతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీల వివరాలతో రూపొందించిన కరపత్రాలను పరిశీలించారు. మార్పులు, చేర్పులపై అధికారులకు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాల విశిష్టతను పర్యాటకులకు వివరించేందుకు వీలుగా గైడ్లను గుర్తించాలని సూచించారు. సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏపీటీడీసీ-సీఆర్‌వో సుహాసిని పాల్గొన్నారు.

ఇవిఎం, వివిప్యాడ్ గోదాముకు భద్రత : కలెక్టర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం సాధారణ తనిఖీల్లో భాగంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య(టీడీపీ), వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి ఉన్నారు.

బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - విజయవాడ : బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి న్యాయమూర్తి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధించారు. కష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎనిమిది మంది బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై 2019 జూలై 5వ తేదీన కేసు నమోదైంది. నిందితుడైన పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు గ్రామానికి చెందిన పాటల డేవిడ్ పవన్ కుమార్‌ను అదే ఏడాది జూలై 8న అప్పటి కష్ణలంక ఎస్ఐ బి.సత్యనారాయణ అరెస్టు చేశారు కోర్టులో ప్రవేశ పెట్టిన తర్వాత ఛార్జిషీటు ఫైల్ చేశారు. డేవిడ్ పవన్ కుమార్‌పై నేరం రుజువు కావడంతో గురువారం విజయవాడ పోక్సో కోర్టు జడ్జి వి.భవానీ మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.కష్ణ వేణి వాదించారు.

నగరంలో విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - విజయవాడ

నగరంలో యాంటీ నార్కోటిక్, ఈగల్ టీం బందాలు బుధవారం విసతంగా తనిఖీలు నిర్వహించాయి. 45 మంది అనుమానితేలరే కౌన్సిలింగ్ ఇచ్చాయి. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 40 మందిని అదుపులోకి తీసుకుని సంబంధిత పోలీసుస్టేషన్ వారికి అప్పగించాయి. అలాగే లేడీస్ హాస్టల్ల సమీపంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశాయి.



జనసేన మౌన దీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఈ దుశ్చర్యలో మరణించిన వారికి సంతాప తెలియజేస్తూ జనసేన పార్టీ మౌన దీక్ష చేపట్టింది. విజయవాడ సాంబమూర్తి రోడ్లో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం జనసేన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ ఉగ్రదాడి మతులకు నివాళు లర్పించి మౌన దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి నాగరాజు, నల్లారి సాయి నాగు త ది త ర ు ల ు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

నిర్మాణ కార్మికుల కన్నెర్ర

చేపట్టారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నినదించారు. యూనియన్ కష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యాన కృష్ణాజిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్‌సి సమావేశానికి హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి, కార్మిక కర్మాగారాలు బాయిలర్లు బీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్రను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన విజయవాడ ధర్నా చౌక్‌లో ఆందోళన నిర్వహించారు. మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు మద్దతు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరి కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ఆపివేస్తూ గత వైసిపి ప్రభుత్వం 1214 మెమో జారీ చేసిందన్నారు .ఫలితంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కె.వి.గోపాలరావు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు కృష్ణాజిల్లా అధ్యక్షులు కళ్లం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై.నరసింహారావు, బి.సుబ్రహ్మణ్యం, బేతా శీను, ఎమ్‌డి కరీముల్లా, మాజేటి శ్రీనివాసరావు, పెదబాబు, మచిలీపట్నం బిల్డింగ్ వర్కర్స్ మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బండారు శీను, మీర్ ఆలీ అక్బర్, సిహెచ్ జయరావు, గుడివాడ భవన నిర్మాణ స్వతంత్ర సంఘం నాయకులు సనకా సుబ్బారావు, మండలి సత్యనారాయణ, గాజులపాటి బాబాప్రసాద్, ఓలేటి సీతారామయ్య, కృష్ణ పాల్గొన్నారు.

విజయవాడలో జరిగిన ధర్నాలో యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.అప్పారావు, పిల్లి నరసింహారావు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నిర్వహించిన ఎన్నికల్లో సభల్లో భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేర్చుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించి సాధించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.బాబురావు, వై.సుబ్బారావు. యూనియన్ నాయకులు బి. గోవిందు, వి.బి.రాజు, అలీ, బాబు, ఇర్ఫాన్, అజారుద్దీన్, ఎస్.సుబ్బారెడ్డి, జోసెఫ్, వి.కనకరావు, సిహెచ్.శ్రీనివాస్, సూరిబాబు, ఎస్.సత్యనారాయణ, సత్యం, టి.హరికష్ణ, సింహాచలం పాల్గొన్నారు.

మంచినీటి కొరత లేకుండా చర్యలు

కుటుంబాలను గుర్తించటం ఇప్పటికే పూర్తి చేశామన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో అందించే ఆర్థిక భరోసా ఈనెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విడుదల చేస్తామన్నారు. కష్ణాజిల్లాలో 2వేల మందికిపైగా ఈ ఆర్థిక సాయాన్ని అందుకోనున్నారని తెలిపారు. ఫిషింగ్ హార్బర్‌ను జూన్ 15 నాటికి పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం పోర్టును 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసే విధంగా శరవేగంగా పనులు జరుగుతున్నాయి. పాఠశాలలు పున: ప్రారంభమయ్యే నాటికి తల్లికి వందనం అమలు చేస్తామన్నారు. ఈ వేసవి కాలంలో ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేయాలని ఆ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నుంచి హనుమాన్ జంక్షన్ వరకు రోడ్ల ఇరువైపులా పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాకు పలు రకాల పరిశ్రమలు రానున్నాయని, వాటికి అధికారులు సహకారం అందించాలన్నారు. బుడమేరు వాగు మరోసారి పొంగి ప్రమాదం సంభవించకుండా గట్లను పటిష్ట పరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. రక్షిత మంచినీటి పథకాల ఫిల్టర్ బెడ్లను శుభ్రం చేసి ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. ధాన్యం సేకరించే సమయంలో ఇబ్బందులు ఉన్నాయని, పరిష్కార మార్గంగా ప్రతి మిల్లులో డ్రయర్ ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. యంత్ర సేవలో భాగంగా డ్రయర్లను రైతులకు సబ్సిడీపై అందించాల్సిన విషయాన్ని మంత్రుల దష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంత రైతాంగం లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కోసం వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఇకపై జిల్లాలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఎస్ ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వి.గురుమూర్తి, శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముందుగా పెహల్గాం ఉగ్ర దాడిలో మతి చెందిన వారికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళు లర్పించారు.

ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ


బందరులో...


గుడివాడలో...


బంటుమిల్లిలో...


గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కాశ్మీర్‌లోని పహలాగ్రామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిపై గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల శీతలీకరణ కేంద్రం సిబ్బంది అందరూ పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ఘంటసాల ప్రధాన సెంటర్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ ఎంపిటిసి సభ్యులు సిద్ధినేని కుమార్ రాజా, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గొర్రెపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి - గుడివాడ :** కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, ఐటి కోఆర్డినేటర్ చింత రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : జనసేన పార్టీ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. జనసేన కార్యాలయంలో నిరసన అనంతరం కొవ్వొత్తుల ర్యాలీతో అంబేద్కర్ సర్కిల్ వద్ద మృతులకు నివాళులర్పించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** కాశ్మీర్లో ఉగ్రవాదులు దాడికి నిరసనగా బంటిమిల్లి అంబేద్కర్ సెంటర్‌లో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి మాజేడి శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ గౌస్, సిఐటియు సెక్రెటరీ సభ్యు రాలు పరుచూరి ధనశ్రీ, ఆకునూరు వెంకటేశ్వ రరావు, రైతుసంఘం నాయకులు జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు

మట్టి ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి-బంటుమిల్లి : కృత్తివెన్ను మండలం చేరుకుమిల్లి గ్రామం నుండి బంటుమిల్లికి అక్రమంగా రవాణా చేస్తున్న మట్టి ట్రాక్టర్‌ను రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి. శివ శంకర్, పెందూరు విఆర్ఒ సుదర్శన్‌లు సీజ్ చేశారు. అనంతరం తహసీల్దార్ వారి కార్యాలయంనకు తరలించి తహసీల్దార్ శ్రీ కె.పూర్ణ చంద్రరావు ఆదేశాలతో జరిమానా విధించారు.

నేరాలపై మైక్ ప్రచారం



ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని పలు గ్రామాలలో పోలీసులు వేసవికాలం దష్ట్యా జరుగుతున్న నేరాలు పట్ల ఆటోల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నంది వాడ ఎస్సై కె.శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజలు మీ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలని అన్నారు. ఎవరైనా కొత్తవారు ఫోన్ చేసి మీ బ్యాంక్ డీటెయిల్స్ ఓటిపిలు అడిగినా వారికి చెప్పకూడదని తెలిపారు.మైనర్ బాలుర్లకు వాహనాలు ఇవ్వకూడదని చెప్పారు. మీ గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమనాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నందివాడ ఎస్సై విజ్ఞప్తి చేశారు.


వినతిపత్రం అందిస్తున్న సూర్యతేజ

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కంకిపాడు : చోడవరం పంచాయతీ కార్యదర్శి ఏకపక్ష నిర్ణయా లపై వివరణ కోరుతూ గ్రామానికి చెందిన మాని కొండ సూర్యతేజ గురు వారం వినతిపత్రం అందించారు. జాతీయ పంచాయ తీరాజ్ దినోత్సవం సందర్భంగా చోడవరం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామసభలో గ్రామ పంచాయితీ సెక్రటరీ వారి కార్యాలయంలో. వినియోగిస్తున్న ఎయిర్ కండీషనర్ కొనుగోలుకు సంభరించిన నిధులు ఏ ప్రభుత్వ శాఖ నుండి వినియోగించారో తెలియ జేయాలని కోరారు. ఎసి కొనుగోలు విషయంలో పైఅధికారులు అనుమతులు మంజూరు చేశారా.. మంజూరు చేస్తే అనుమతి కాఫీలు ఇవ్వాలని కోరారు. వినతి పత్రాన్ని ఇన్చార్జి పెనమలూరు పంచాయతీ ఈవో, ఇన్చార్జి ఎంపీడీవోకు అందించారు.



మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులుకు మెరుగైన సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు విజ్ఞప్తి చేశారు. గురు వారం ఆసుపత్రికి వచ్చే రోగులకు, సందర్శకులకు వేసవి ఉష్ణోగ్రత దష్ట్యా కొంత ఉపశమనం కోసం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. సర్వ జన ఆసుపత్రి సూపరిండెండెంట్ ఆశాలత, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

ప్రజాశక్తి-కంకిపాడు : పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పోరంకి విజ్ఞాన్ భారత్ స్కూల్లో నిర్వహించిన అభినందన సభలో ధనేకుల ఇంజనీరింగ్ కాలేజ్ డిప్లమో హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ లయన్.ఇంజనీర్ రావి సురేష్ బాబు విద్యార్థులను శాలువాతో సత్కరించారు. విజ్ఞాన్ భారత్ స్కూల్‌లో చదివిన ఎం. గ్రేసీ అనే విద్యార్థిని 594 సాధించగా 3594 రూపాయలు చెక్, పెనమలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదివిన యన్. తేజశ్రీ అనే విద్యార్థిని 582 మార్కులు సాధించగా 3582 రూపాయల చెక్ అలాటే పలువురు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి, ఒక్క మొక్క, ఇచ్చి అభినందనలు తెలిపారు. కార్యక్ర మంలో విజ్ఞాన్ భారత్ స్కూల్ డైరెక్టర్ కే.ఆర్.యస్.రావు, ప్రిన్సి పాల్ కే. లక్ష్మీదేవి, ఇంచార్జ్. రాము, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందిస్తున్న దృశ్యం

క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పంచాయతీ రాజ్ ఉద్యోగులకు గత రెండు రోజులుగా గుడివాడలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. గురువారం ఫైనల్ మ్యాచ్లులో గుడ్లవల్లేరు మండలం టీం నాగాయలంక మండలం టీమ్ పై విజయం సాధించిందింది. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో టీ విజయసారథి పంచా యతీ కార్యదర్శులు ఎలీషా రావు, సిహెచ్ రాజేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో పసుమర్తి గాంధీ జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్యనారాయణ వితరణతో 50 మంది నిరుపేదలకు అన్న దాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పెరుమాళ్ళు, నవాబు, వల్లభనేని రంగబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పోరంకి ద్వారకా రెసిడెన్సిలో అనుమోలు ప్రభాకరావు ఆధ్వర్యంలోసామూహిక సీమంతాలు గురువారం నిర్వహించారు. పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్వారి సతీమణి బోడే హేమ ప్రసాద్, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకరావు సతీమణి అనుమోలు లక్ష్మి, మహిళా కార్యకర్తలు, అంగన్వాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా స్కూలు మాకే కావాలి

- పాఠశాల తరలింపుపై బ్రహ్మానందపురం దళితకాలనీవాసులు డిమాండ్

ప్రజాశక్తి - నాగాయలంక : మండలం వక్కపట్లవారి పాలెం గ్రామ శివారు బ్రహ్మానందపురం దళితవాడలోని ప్రభుత్వ పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దే పేరుతో పాఠశాల లోని మూడు, నాలుగు, ఐదు తరగతులను వక్కపట్లవారిపాలెంలోని స్కూల్‌కు అనుసంధానం చేసే ప్రయత్నాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దళితవాడలోని స్థానికులు పాఠశాల తరలింపును తీవ్రస్థాయిలో ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. తామంతా రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇంటి దగ్గర ఉన్న పాఠశాలలో తమ పిల్లలు సురక్షితంగా విద్యను అభ్యసిస్తున్నారని, రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వక్కపట్లవారి పాలెం స్కూలుకు పిల్లలను పంపించడం అంటే వారి ప్రాణాలతో చెలగాటమాడమేనని అంటున్నారు. రెండు కిలోమీటర్ల దూరంలో రెండు ప్రధాన రహదారులను దాటుకుంటూ స్కూల్‌కి వెళ్లే క్రమంలో బావదేవరపల్లి ప్రధాన రహదారిపై ఓఎన్‌జిసికకు సంబంధించిన భారీ వాహ నాలతో అనునిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ప్రమాదాలు ఎదురైతే బాధ్యత ఎవరిది అంటూ ప్రశ్నిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారికి, స్థానిక ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు తమ గోడు వెల్లపుచ్చుకున్నా ఏమాత్రం కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్‌ను తరలించే ప్రక్రియను విరమించుకునేంత వరకూ పోరాడుతామని అంటున్నారు.





జాతీయ రహదారిపై బూడిద లారీలను అడ్డుకుంటున్న ప్రజలు

బూడిద లారీలను అడ్డుకున్న స్థానికులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పశ్చిమ ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డుపై నిలిపిన తడి బూడిద లారీలు రోడ్డు పై నిలపడం వల్ల బూడిద నీరు కింద పడి, పొడి బూడిద గాలికి లేవడం వల్ల తాము ఇబ్బంది పడుతున్నామంటూ స్థానికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బూడిద మాఫియాకు కొంతమంది అధికార పార్టీ నాయకులు, అధికారులు అండగా ఉండటం వల్లనే రెచ్చిపోతున్నారనే వాదనలు వినిపిస్తున్న క్రమంలో ప్రజల పక్షాన అధికార పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన నాయకుడు రావి ఫణి నిలబడి, సంఘీభావం తెలపడంతో ఒక్కసారిగా జాతీయ రహదారి పై భారీ ట్రాఫిక్ జాం అయింది. అనేక సార్లు ఈ ప్రాంత వాసులు అధికారులకు విన్నవించుకున్న ఫలితం మాత్రం శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విటిపిఎస్ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరులోని తంగెళ్ళబీడు కాలనీలో పోలీసులు గురువారం తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కొత్త వ్యక్తులు ఉన్నారా ఆరా తీసి కాగితాలు లేని బైకులను సీజ్ చేశారు. ఈ సంద ర్భంగా సీఐ గిరిబాబు మాట్లాడుతూ తిరువూరు పట్టణంలో పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వ హించామన్నారు. రికార్డులు లేని 20 అనుమానిత బైకులను గుర్తించి స్టేషన్‌కు తరలించామన్నారు. అలాగే సుమారు 20 మంది అనుమానిత వ్యక్తులను గుర్తించామని, వారిని విచారిస్తు న్నామన్నారు. వాహనాలకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తిరుగుతున్న బైకులను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో గంజాయి ఎవరైనా విక్రయిస్తు న్నారని తెలిస్తే వారి అదుపులోకి తీసుకొని వారి పై ఉక్కు పాదం మోపుతామని సిఐ గిరిబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణతో పాటు మూడు మండలాల ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

20న సమ్మెను జయప్రదం చేయండి : కమల

ప్రజాశక్తి-వత్సవాయి: వచ్చే నెల 20వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల కోరారు. గురువారం వత్సవాయి సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల సమావేశం జి.నాగేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.కమల మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను హరించి, కార్మికులను యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలి వేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తుందన్నారు. లేబర్ కోడ్‌లను అడ్డుకోకపోతే కార్మికుల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. కార్మిక సవరణలు కార్మికుల ప్రాథమిక హక్కులను హరించడానికి, సిబ్బందిని గణనీయంగా తగ్గించేందుకు ఉద్దేశించినవేనన్నారు. పని గంటలను, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ లాంటివి చెల్లించకపోకపోయినా వారికి ఎలాంటి శిక్షలు, తనిఖీలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు ఈశ్వరమ్మ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమల



ఇబ్రహీంపట్నంలో...




చందర్లపాడులో...



మైలవరంలో...



విస్సన్నపేటలో...



తిరువూరులో...

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

పలుచోట్ల భవన నిర్మాణ కార్మికుల ధర్నాలు

ప్రజాశక్తి-మైలవరం: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ సెంటర్ వద్ద భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును వెంటనే పున:ప్రారంభం చేస్తామని, కార్మికులకు న్యాయం చేస్తామని హామీలిచ్చి నేటికీ పరిష్కరించలేదన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ అబ్దుల్ దర్యాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, డి వెంకటేశ్వరరావు, ఎం దుర్గారావు, బి కోటేశ్వరరావు, జి వీర్రాజు, వేముల శ్రీనివాసరావు, ధరణి కోట శ్రీను, గోపి, కిషోర్, మస్తాన్, భాషా తదితరులు పాల్గొన్నారు. **చందర్లపాడు:** మండల కేంద్రమైన చందర్లపాడులోని స్థానిక బస్టాండ్ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ పథకాల అమలు కోసం వసూలు చేసిన సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని, వివిధ సందర్భాల్లో గత ప్రభుత్వాలు అక్రమంగా వాడుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులు తక్షణమే తిరిగి బోర్డుకు చెల్లించాలని, భవన నిర్మాణ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు తోట రామారావు, కార్మికులు ఎస్.కె లాలు, ఎస్.కె మౌలాలి, రాంబాబు వెంకటేశ్వరరావు, స్వామి తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట స్థానిక బస్టాండ్ సెంటర్లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు విస్సంపల్లి నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ బాషా, తాపీ వర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గంజినబోయిన రాము, మండల అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు, సెక్రటరీ పోతురాజు శ్రీనివాసరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కార్మికుల దినోత్సవం మేడే రోజు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి, లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు. కొండపల్లి స్టేషన్ సెంటర్లో జరిగిన నిరసన కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చి 11 నెలలు గడుస్తున్నా నేటికీ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రెసిడెంట్ ఆకుల నాగ మల్లేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ప్రెసిడెంట్ పెండ్యాల వెంకటేశ్వరరావు, ఎన్ ప్రసాద్, ఎ రమేష్, ఎస్ కె జానీ, శ్రీను, దుర్గారావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్ నాగమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు, కార్మికులు పాల్గొన్నారు.

'పది'లో మున్సిపల్ పాఠశాలల హవా



ప్రణీత్‌కుమార్, మహ్మద్ బిలాల్

ప్రజాశక్తి-విజయవాడ: పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మునిసిపల్ స్కూల్స్ కార్పొరేట్ స్కూల్స్ ధీటుగా ఫలితాలు సాధించి, తమ హవాను చాటాయి. సత్యనారాయణపురం ఎకెటిపి మునిసిపల్ హైస్కూల్ విద్యార్థి కె ప్రణీత్‌కుమార్ 592 మార్కులు, అలాగే జిడిఇటిఎంసిహెచ్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు 590, 588 మార్కులు సాధించగా, ఎకెటిపి మునిసిపల్ స్కూల్‌కు చెందిన షేక్ మహమ్మద్ బిలాల్ 586 మార్కులు, విఎంఆర్ఆర్‌మునిసిపల్ హైస్కూల్ విద్యార్థి 582 మార్కులు సాధించారు. నగర పరిధిలోని 29 మునిసిపల్ హైస్కూల్స్ చెందిన 2,544 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 2056 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, మరో 488 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మునిసిపల్ స్కూల్స్ మొత్తంగా 80.81 శాతం ఫలితాలు సాధించినట్లు నగర కమిషనర్ ధ్యానచంద్ర వివరించారు. అత్యున్నత మార్కులు సాధించిన ప్రణీత్‌కుమార్ తెలుగు సబ్జెక్ట్, లెక్కలు, సైన్స్ మూడు సబ్జెక్ట్‌ల్లో 100కు 100 మార్కులు సాధించగా, షేక్ మహమ్మద్ బిలాల్ విద్యార్థికి ఫస్ట్ లాగ్వేజ్ 100, సెకండ్ లాగ్వేజ్‌లో 100 మార్కులు, సైన్స్‌లో 100 మార్కులు, లెక్కలు 99 మార్కులు సాధించాడు. ఎండి అలిపురం మునిసిపల్ హైస్కూల్‌లో 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఎపిఎస్ఆర్ఎంమునిసిపల్ స్కూల్ 58 మంది విద్యార్థులకు 45 మంది ఉత్తీర్ణత సాధించగా, 13 మంది ఫెయిల్ అయ్యి 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎకెటిపి మునిసిపల్ హైస్కూల్‌లో 320 మంది పరీక్షలు రాయగా, 259 మంది పాస్ కాగా, 61 మంది ఫెయిల్ కాగా81 శాతం ఫలితాలుసాధించారు. ఇదే స్కూల్ విద్యార్థి 592 మార్కులు సాధించాడు. బిఎస్ఆర్‌కె మునిసిపల్ స్కూల్ నుంచి 118 మంది పరీక్షలు రాయగా, 104 మంది ఉత్తీర్ణ సాధించి 88.2 శాతం, అలాగే సివిఆర్‌జి మునిసిపల్ స్కూల్ 30 మంది పరీక్షలు రాయగా 18 మంది ఉత్తీర్ణత సాధించి60 శాతం ఫలితాలు సాధించారు. జిడిఇటి మునిసిపల్ స్కూల్ నుంచి 242 మంది విద్యార్థులకు గాను 230 మంది ఉత్తీర్ణత సాధించి 95 శాతం, అలాగే విఎంఆర్ఆర్ మునిసిపల్ స్కూల్ నుంచి 44 మంది పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణులయ్యారు. జిఎస్ఆర్ఎం మునిసిపల్ స్కూల్ నుంచి 43 మంది విదార్థులు పరీక్షలు రాయగా, 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 95 శాతం పొందారు. ఎస్‌కెఎస్ఆర్ఎస్‌సిహెచ్ స్కూల్ నుంచి 3 6 మంది పరీక్షకు హాజరుకాగా 33 మంది ఉత్తీర్ణత పొంది 91 శాతం సాధించారు. ఎస్ఎంఎకె మునిసిపల్ స్కూల్, ఎపిజెఎబికెఎంసియుహెచ్ స్కూల్ విద్యార్థులు 94 శాతం ఫలితాలు సాధించారు. విఎంసిహెచ్ఎస్, పిఎస్ఎంసిహెచ్ స్కూల్ విద్యార్థులు 83.6 శాతం చొప్పున ఉత్తీర్ణత పొందినట్లు కమిషనర్ వివరించారు.

శ్రీ చైతన్య విద్యార్థులకు ఎంఎల్ఏ అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఎల్ఎ తాతయ్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ స్పోర్ట్స్ 2024-25 జోనల్ మీట్‌లో గెలుపొందిన విద్యార్థులకు, నాసా ప్రాజెక్ట్ స్టేట్ లెవెల్- 1 అవార్డు వచ్చిన విద్యార్థులకు, ఐఎన్‌టిఎస్‌ఓ లెవెల్ -2 బహుమతులు పొందిన విద్యార్థులకు మరియు స్పెలబ్రేషన్ ఫైనల్ లో బహుమతులు పొందిన విద్యార్థులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తూ చదువులో ముందు వరుసలో నిలిచేలా కషి చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం, అదే వరుసలో విద్యార్థులను క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థకు కీర్తి ప్రతిష్టలు నలుదిక్కుల వ్యాప్తి చెందేలా పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకష్ణ, వినోద్, కష్ణ, డిఎంకె లక్ష్మి, పిఈటి శ్రీనివాసరావు, జోనల్ ప్రైమరీ ఇన్చార్జి ఝాన్సీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి విజయనిర్మల పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అపహరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

న్యాయవాది జల్లా తిరుపతిరావు గురువారం ఉదయం షేర్మిహమ్మద్ పేట నేషనల్ హైవే వద్ద ఉన్న ఇష్టా హోటల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో వాకింగ్ చేస్తుండగా ఆయన ద్విచక్ర వాహనం అపహరణకు గురైంది. విషయం గమనించిన వెంటనే తిరుపతిరావు ఓ స్థానిక వ్యక్తి సహాయంతో వెంటపడ్డారు. నిందితుడు తక్కెళ్లపాడు అండర్‌పాస్ దాటి హైదరాబాద్ వైపు వెళ్లడం సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ సిబ్బంది నిర్ధారించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజీమార్గమే రాజమార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కక్షిదారులకు సత్వర న్యాయం చేకూర్చే క్రమంలో రాజీమార్గమే రాజమార్గమని కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి గోపి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం లోకదాలత్‌లను సమర్ధవంతంగా నిర్వహించే విషయమై న్యాయ సేవా సదన్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.జిల్లాలో వచ్చే మే నెల 10 వ తేదీన జాతీయ లోకదాలత్ ను విజయవంతంగా నిర్వహించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కక్షిదారులు అందరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి గోపి కోరారు. న్యాయస్థానాల సముదాయంలో గల న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ అధికారులు, కక్షిదారులను ఉద్దేశించి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.తాను విజయనగరం విశాఖపట్నంలో పనిచేసినప్పుడు లోక్ అదాలత్ ను ఎంతో అద్భుతంగా నిర్వహించామన్నారు. అదే తరహాలో కొత్త వరవడితో జిల్లాలో నిర్వహించి జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు పోలీసు అధికారులు న్యాయవాదులు బీమా కంపెనీలు, విద్యుత్తు బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వ శాఖలు అందరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని సర్కిల్ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన కోర్టు కేసులు ఎవరిని ఇబ్బంది పెట్టకుండా పర్యవేక్షించాలన్నారు. అదనపు ఎస్పీ వివి నాయుడు మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి సూచించిన విధంగా జిల్లాలోని 2450 కేసులను పర్యవేక్షించి స్టేషన్ల వారీగా సర్కిల్ కమిటీలను ఏర్పాటు చేసి పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకష్ణయ్య, 6 వ, 9 వ జిల్లా అదనపు న్యాయమూర్తులు పాండు రంగారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి

మట్టి, బుసక, ఇసుక అక్రమ తవ్వకాలను నియంత్రించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో మట్టి ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా ఉందనీ సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు గురువారం ప్రకటన లో పేర్కొ న్నారు. వివిధ నియోజకవర్గాలలో చట్ట విరుద్ధంగా మట్టి, ఇసుక తవ్వకాలు సాగిస్తున్నారని. గ్రామ పంచా యతీలలో నామక తీర్మానాలు చేసి కోట్ల రూపాయల విలువ చేసే మట్టిని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తున్నరన్నారు. తద్వారా గ్రామ పంచాయతీలకి రావలసినటువంటి ఆదాయాన్ని కొల్లగొట్టి కొద్దిమంది పెద్దలు జేబులు నింపుకుంటున్నారన్నారు.అలాగే నదీ గర్భంలో చట్ట విరుద్ధంగా యంత్రాలను వినియోగించి రేయింబగళ్లు ఇసుక తరలించుకుపోతున్నరన్నారు. సముద్ర తీర ప్రాంత మండలాల్లో బుసక తవ్వి కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నారని, అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో ప్రజలు అడ్డుపడుతున్నా తోసివేసి తమ దోపిడీని సాగిస్తున్నారన్నారు. ఇదంతా అధికార పక్ష నాయకుల అండ దండల తోనే సాగిస్తున్నారని వార్తలు వస్తున్నాయని అధికారులు కూడా అధికారపక్ష నాయకుల ఒత్తిడితో ప్రేక్షకుల్లా చూస్తూ ఉండిపోతున్నా రన్నారు. కనుక జిల్లాలో సాగుతున్న మట్టి, ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టడంలో జిల్లా అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు, గ్రామ పంచాయతీలకు రావలసిన ఆదా యాన్ని కొల్లగొడుతున్న వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం కృష్ణా జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు.

ప్రతిభ చూపిన పోస్టల్ ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాష్ట్ర స్థాయిలో 2.0 లో భాగంగా మచిలీపట్నం డివిజన్ పోస్టల్ శాఖను ఆధునీకరించడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కొత్త సాఫ్ట్వేర్ ఉపయోగించడానికి ఎంచుకోవడం, ప్రాధాన్య తనివ్వడం శుభపరిణామని పోస్ట్మాస్టర్ జనరల్ డి ఎస్ వి ఆర్ మూర్తి తెలిపారు.మచిలీపట్నం డివిజన్ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో 2024 25 ఆర్థిక సంవత్సరానికి వివిధ క్యాడర్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించడానికి, పోస్టల్ ఇన్సూరెన్స్ విభాగంలో స్పెషల్ మెగా డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలో మొదటి స్థానంలో మచిలీపట్నం డివిజన్ నిలిచిన సందర్భంగా ఫెసిలిటేషన్ కార్యక్రమాన్ని స్తానిక కష్ణా విశ్వవిద్యాలయంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. పోస్టల్ విభాగం నందు వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 300 మంది ఉద్యోగులను శాలువాతో సత్కరించి మేమెంటో అందించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ బి శ్రీనివాసరావు,అసిస్టెంట్ సూపరింటెండెంట్ టి నాగరాజు, అవనిగడ్డ ఇన్స్పెక్టర్ యు చంద్రశేఖర్, మచిలీపట్నం ఇన్స్పెక్టర్ జివి బెనర్జీ,పామర్రు ఇన్స్పెక్టర్ ఎం వీరాంజనేయులు పాల్గొన్నారు.



గన్నవరంలో ఆక్రమణలు తొలగింపు


ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను గురువారం తొలగించారు. పంచాయతీ, ఆర్ అండ్‌బి అధికారులు, పోలీసులు దగ్గర ఉండి రోడ్డుకి ఇరువైపులా వేసిన పాకాలను, షెడ్లను ప్రోక్లైన్ తో తొలగించారు. మూడు నెలలుగా ఆక్రమణలు తొలగించాలని పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే కొంతమంది ఆక్రమణదారులు వారు వేసిన షెడ్లను తొలగించకుండా అలాగే ఉంచేశారు. దీంతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్ర ఆగ్రహానికి లోనై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దరిమెల డిపిఓ అరుణ గన్నవరం వచ్చి వెంటనే ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. గత కొన్నిళ్ళుగా షాపులు పెట్టుకుని ఉంటున్నామని, ఇప్పుడు వాటిని తొలగించి ప్రత్యామ్నాయం చూపకపోవడం వల్ల ఇబ్బంది పడతామని బాధితులు చెప్పారు. రోడ్డు విస్తరణ చేపట్టడంతో పాటు అభివద్ధి చేయడానికి ఆక్రమణలు తొలగించామని అధికారులు చెప్పడం గమనార్హం.



నావికాదళంతో కెయు ఒప్పందం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : భారత నావికా దళంతో కృష్ణా విశ్వవిద్యాలయం పరస్పర అంగీకార ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలోని నావికాదళ కేంద్రంలో నావెల్ ఆర్కిటెక్చర్ డైరెక్టరేట్ డైరెక్టర్ అభిలాష్ శ్రీ కుమారన్, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావులు ఎంఓయూ పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం భారత నావికాదళం, కృష్ణా విశ్వవిద్యాలయం సంయుక్తంగా పరిశోధనలు నిర్వహిస్తాయి. అలాగే నావికాదళ అధికారులు, వారి కుటుంబ సభ్యులు కృష్ణా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించే అవకాశం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో సీడీఆర్ తరుణ్ చందర్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జిల్లా పంచాయతీ అధికారిగా అరుణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసే దిశగా అడుగు వేస్తున్న ప్రభుత్వ ఆకాంక్షాలకు అనుగుణంగా పని చేసినందుకు గాను కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి డా. జె.అరుణ ఉత్తమ డిపివోగా అవార్డు అందుకున్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ అంశాల్లో కష్ణా జిల్లా సమర్ధవంతంగా పని చేస్తున్నందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం డి పి వో అరుణను ఉత్తమ డిపివోగా ఎంపిక చేసింది. గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ లో నిర్వహించిన వేడుకల్లో డి పి వో అరుణ ఉప ముఖ్యమంత్రి చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డి పి వో ని పలువురు పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు అభినందించారు.




బాలకృష్ణను అభినందిస్తున్న దృశ్యం

రగ్బీ క్రీడాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-గన్నవరం : ఉమ్మడి కృష్ణాజిల్లా గన్నవరంలో జరిగిన కృష్ణాజిల్లా రగ్బీ అసోసియేషన్ నూతన చైర్మ న్‌గా ఎన్నికైన మడుపల్లి బాలకష్ణ మూర్తి అభినందన సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రగ్బీ క్రీడాకారులకు నా వంతు సహాయ సహ కారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యవర్గంలో నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ సుధాకర్ జొన్నలగడ్డ కార్యవర్గ సభ్యులు వేమూరి వేణు పాల్గొన్నారు.


నిర్మాణాలు పరిశీలిస్తున్న ఉపకులపతి రాంజీ

కెయులో నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణం లో పది కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఫార్మసీ కళాశాల నూతన భవనం ను ఉపకులపతి ఆచార్య కూన రాంజీ గురువారం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియ ప్రమాణాలకు అనుగుణంగా భవనాన్ని నిర్మించాలని సూచనలు చేశారు. నిర్మాణాలను త్వరితగతిన తగు నాణ్యతతో నిర్మించాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె రాంజీ కళాశాల భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ఇంజనీరింగ్ సిబ్బందితో, ఫార్మసీ కళాశాల ఆధ్యాపకులతో చర్చించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.



కూచిపూడి కళాపీఠంలో ప్రాయోగిక పరీక్షలు

ప్రజాశక్తి-మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడిలోని ఎంపీఏ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ ప్రాయోగిక పరీక్షలు గురు, శుక్రవారాలలో ఉదయం మధ్యాహ్నం జరగనున్నాయి. గురువారం ఉదయం జరిగిన పరీక్షల్లో పరీక్షకులుగా నాట్యాచార్య హరి రామమూర్తి వ్యవహరించగా సాయంత్రం యక్షగానం పరీక్షకు నాట్యాచార్య పసుమర్తి రత్తయ్య శర్మ వ్యవహరించారు. ఈ పరీక్షలకుచీఫ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, నట్టువాంగంపై డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు,గాత్రంపై వేదాంతం వెంకట దుర్గాభవాని, మదంగంపై పసుమర్తి హరనాథ శాస్త్రి సహకరించారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - గుడివాడ : జనవరి 22 నుండి 25 వరకు చిత్తూరు జిల్లా పుత్తూరులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 ఖో ఖో పోటీల్లో స్థానిక ఎస్ పి ఎస్ మున్సిపల్ ప్లస్ స్కూల్‌కి చెందిన డి. కష్ణవేణి అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ఖో-ఖో కోచ్ మడకా ప్రసాద్ తెలిపారు. ఈ నెల 30నుండి మే 4వ తేదీవరకు జరుగు జాతీయస్థాయి అండర్ 19 ఖో ఖో పోటీలకు రాష్ట్రజట్టులో కృష్ణవేణి స్థానం దక్కించుకుందన్నారు. క్రీడాకారిణి కృష్ణవేణిని జిల్లా ఖో ఖో సంఘ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి మద్దినేని సత్యప్ర సాద్, జిల్లా డిసిపి సెక్రెటరీ ఎస్కే జాన్ సాహెబ్ అభినందించారు.



కృష్ణవేణిని అభినందిస్తున్న మడకా

హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలి



ధర్నాలో పాల్గొన్న హెల్త్ ఆఫీసర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నేషనల్ హెల్త్ మిషన్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మిడి లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ అసోసియేషన్(ఎపిఎంసిఏ)ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎంసిఏ రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ హెచ్ ఎం కింద సిహెచ్ఓలుగా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని అన్నారు. దీనికి సంబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఆరు సంవత్సరాలు దాటిన సిహెచ్ఓలను క్రమంబద్ధీకరించాలని, ఎన్‌హెచ్ఎంలోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు, ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు ఆర్థికమైన మరియు ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలన్నారు.క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఎంసిఏ రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్, స్టేట్ కో ఆర్డినేటర్ వినోద్ కుమార్ నాయక్, రాష్ట్ర నలుమూలాల నుండి పెద్ద ఎత్తున కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

జ్యోత్స్నకు అభినందన



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పదో తరగతి ఫలితాల్లో కొండపల్లి బాలికోన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన దేవరకొండ జ్యోత్స్న 581 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మల్లెల పద్మనాభరావు కాలనీలో నివాసం ఉంటున్న జ్యోత్స్నను కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థిని ప్రోత్సాహకంగా రూ.5 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాల్లో చదివి, పదవ తరగతి లో 581 సాధించి వారి తల్లిదండ్రులకు పేరు తీసుకు వచ్చిందన్నారు. టిడిపి తరపున విద్యార్థికి అండగా ఉంటామని ఆయన తెలిపారు.

మాజీ సర్పంచ్ గోవిందరావు మృతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొటికలపూడి గ్రామ మాజీ సర్పంచి జొన్నలగడ్డ గోవిందరావు గురువారం మృతిచెందారు. కొటికలపూడి గ్రామంలో గోవిందరావు భౌతికదేహానికి మండల టిడిపి అధ్యక్షులు రామినేని రాజశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. 1988లో టిడిపి తరఫున సర్పంచిగా పోటీ చేసి గోవిందరావు ఘన విజయం సాధించారని తెలిపారు. తన పదవి కాలంలో గ్రామ అభివృద్ధికి ఎన్నో మంచి పనులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు యడ్లూరి పూర్ణచంద్రరావు, రెంటపల్లి వెంకటేశ్వరరావు, అర్జ సుధాకర్, ఎడ్లూరి శివ, మల్లీడి మంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో మెరిసిన వీరకుమారి



ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన విద్యార్థి మార్నాపూడి వీరకుమారి పదవ తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచారు. నందిగామ మండలం లింగాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తెలుగులో వంద మార్కులు సాధించింది. అన్ని సబ్జెక్ట్ లు కలిపి 543 మార్కులు సాధించి లింగాలపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థుల అందరికంటే ఎక్కువ మార్కులు సాధించింది. మార్నాపూడి వీరకుమారి తండ్రి రోజు వారి వ్యవసాయ కూలి, తల్లి రోజు కూలి పనులు చేస్తుంటుంది. తల్లిదండ్రులు కష్టపడి పని చేస్తూ వీరకుమారిని చదివిస్తున్నారు.

భవిత విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రాష్ట్రస్థాయిలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికల కోసం స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోట పల్లి గ్రామం హీల్స్ స్కూల్లో మూడు రోజులుగా ఆటల పోటీలు నిర్వహించారు. రెడ్డిగూడెం రెడ్డి భవిత సెంటరు విద్యార్థులు కె. హరి ప్రియ వి సాయి మనికంఠ . విజయ పతకాలు సాధించ చారు అని మండల విద్య శాఖ అధికారి పి రమేష్ తెలిపారు. మండల విద్య శాఖ అధికారి మాట్లాడుతూ బాల బాలికల కోసం ప్రత్యేక అవసరాలు కలిగిన బాల బాలికలను అన్ని రంగాలలో ముందు ఉండి నడిపించాలని, వారిని ప్రోత్సహించాలని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను ఆయన అభినందించారు.

దివ్యకు ఎంఎల్ఏ అభినందన



ప్రజాశక్తి-వత్సవాయి: ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో నందిగామ తేజ డిజిటల్ కళాశాలలో చదువుతున్న పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన కొండపల్లి దివ్య బైపిసిలో 434 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్, స్టేట్ మూడో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ఎంఎల్ఏను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దివ్యను శాలువాతో సన్మానించి ఎంఎల్ఏ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆళ్ల రాంబాబు, ప్రిన్సిపల్ ఆదామ్ వళి, శ్రీనివాసరావు, నవాజ్, చరణ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం విజయవాడలో గంజాయి కొనుగోలు చేసి కంచికచర్ల వైపు వెళ్తున్నట్లుగా వచ్చిన సమాచారం ప్రకారం ఎస్సై పాపారావు తన బృందంతో వెళ్లి జూపూడి బస్‌స్టాప్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని, 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి గురువారం ఉదయం ఆహా షాపింగ్ మాల్, కాంధారి రోడ్, రస్టెడ్ స్పూన్ రెస్టారెంట్, మొఘలరాజపురం మరియు పీవీపీ మాల్ ఎదురుగా ఉన్న చెన్నుపాటి పెట్రోల్ బంక్ లను ఆకస్మిక తనిఖీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బహిరంగ వేలం వాయిదా

ప్రజాశక్తి జగ్గయ్యపేట: యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానముకు చెందిన పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కొండపల్లి గ్రామములోని భూములు రెండు బిట్లుకు మొత్తం 10.94 ఎకరాలకు గురువారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో అచ్చంపేట గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి కోటేశ్వరరావు పర్యవేక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్తడాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు తరుపున పి రామ్ ప్రసాద్ సమక్షములో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. సదరు కౌలు భూములకు ధరావత్తు చెల్లించుటకు ఎవరు ముందుకు రాని కారణంగా కౌలు వేలము పాటలు వాయిదా వేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సురేష్ బాబు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-తిరువూరు: యన్టీఆర్ జిల్లా రీజనల్ పాస్టర్స్ ఫెలోషిప్ తిరువూరు నియోజక వర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరువూరు మండలం గానుగపాడు గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ దేవాలయంలో గురువారం రీజనల్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం జరిగింది. సుమారు నాలుగు వందల మంది హాజరైన పా స్టర్లంతా నియోజకవర్గ రీజనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా తేళ్ళ పుష్పరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బిట్ర బర్నా బాస్, ఉపాధ్యక్షులుగా మలమంటి యోహాన్, తొమ్మండ్రు యోసేపు, కార్యదర్శులుగా సీహెచ్. హనోక్, దాలు లూకా, సహాయ కార్యదర్శులుగా మలమంటి ఆనందరావు, పగిడిపల్లి కపాకర్, కోశాధికారిగా చిన్నం ఎలీషాలను ఎన్నుకున్నారు.

పచ్చిరొట్ట సాగుతో ప్రయోజనాలెన్నో...

ప్రజాశక్తి-వత్సవాయి: రైతులు భూములను ఖాళీగా ఉంచకుండా పచ్చిరొట్ట పైర్లు సాగు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు పచ్చిరొట్ట సాగు పశువులకు గ్రాసంగా కూడా ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు పశువులకు మేత కోసం లాడుకోకుండా వారి పొలాల్లోనే ప చ్చిరట్ట సాగు కోసం విత్తనాలు చల్లుకుంటే ఆ గ్రాసమే పశు వులకు మేతగా ఉపయోగపడుతుందని రైతులు పేర్కొన్నారు. అంతేకాకుండా పశువులు లేని రైతులు వారి పొలాల్లో పచ్చిరొట్ట కలిపి దున్నుకుంటే భూసారం పెరుగుతుందని అన్నారు. పచ్చిరొట్ట పైర్లు మినుము, పెసర, పిల్లి పెసర, జీలుగలు, జనుము, వంటివి రైతులు సాగు చేసుకోవాలని తెలుపుతున్నారు. వేసవిలో కాలే భూములుగా ఉంచి నాగార్జునసాగర్ నీరు గ్రామంలోని పొలాలు దున్ని హడావుడిగా నార్లు పోస్తున్నారని అన్నారు. రసాయన ఎరువులు వాడకాలు తగ్గించి సేంద్రియ ఎరువులు ఉపయోగాలు కావాలని అదే విధంగా పంటలు పండించుకోవాలని జరుగుతున్నారు. సేంద్రియ ఎరువులు వాడకం వలన అధిక దిగుబడులు కూడా సాధించవచ్చు అని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. పచ్చిరొట్ట సాగు వల్ల భూమి గొల్లగా మారి నీటిని పోషక నిలవలను ఉంచుకునే శక్తి పెరుగుతుంది. మొక్కలు వేర్లు కు పోషకాలకు గాలి నీరు బాగా అందుతుంది. కలుపు మొక్కల ఉధతిని తగ్గిస్తుంది. పంటలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. చీడపీడలు తక్కువగా ఆశిస్తాయి. భూమిలో ఉన్న సౌర శాతాన్ని తగ్గిస్తుంది సూక్ష్మ పోషక పోషకాలు అందుతాయి అని వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్ తెలిపారు.

తగ్గిన కంది సాగు



ప్రజాశక్తి-వత్సవాయి: వాణిజ్య పంటల మోజులో పడి ఆపరాల సాగు నేడు కనుమరుగైపోయింది. గతంలో కంది, పేసరా, మినుము, బొబ్బర్లు పంట సాగు చేసేవారు. కాలక్రమేనా ఆపరాలపై రైతులు ఆసక్తి పూర్తిగా తగ్గించారు. వాతావరణం లో మార్పులు చోటు చేసుకోవడంతో ఈ పంటకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితులు నెలకొన్నాయి. పైగా పత్తి, మిరప కొంచెం ఆదాయం కూడా ఎక్కువగా ఉండేది రైతుల నమ్మకం. అందువల్ల ఆపరాల సాగు పూర్తిగా తగ్గిపోయింది.

మందకొడిగా సాగు

మండలంలో కౌలు రైతులు 2500 మందికి పైగా ఉన్నారు రైతులు వెయ్యికి పైగా ఉన్నారు. మండల వ్యాప్తంగా 10 వేల హెక్టార్లకి పైగా వ్యవసాయం సాగు చేస్తున్నారు. దీంతో మిర్చి, పత్తి పంటలపైనే మక్కువ చూపిస్తున్నారు. గతంలో కంది పంట కూడా సాగు చేసేవారు. నేడు ఏ గ్రామంలో చూసిన పత్తి, మిర్చి పంటలే దర్శనమిస్తున్నాయి, దీనికి తోడు అక్కడ అక్కడ జొన్న పంటలు కూడా కనిపిస్తున్నాయి. రైతులు 10 సంవత్సరాల క్రితం పత్తిలో కూడా కంది సాగు చేపట్టేవారు. రాను రాను చీడపీడలను అధికంగా రావడంతో సాగు పట్ల రైతులు మక్కువ చూపటం లేదు. దీంతో మండల స్థాయి కాకుండా నియోజకవర్గ స్థాయిలో కూడా కంది సాగు కనుమరుగైపోయింది. మార్కెట్లో కందిపప్పు ధర చుక్కలు చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం కందుసాగును ప్రోత్సహించడం లేదు. ఏ గ్రామంలో చూసినా కంది సాగు పూర్తిగా కనుమరుగైపోయింది గతంలో రైతులు పత్తి సాగు చేస్తున్నప్పుడు ఐదు వరసలకు ఒకసారి కంది సాగు చేపట్టేవారు. అంతేకాకుండా గట్ల వెంబడి మిరప మొక్కలు, గోంగూర, బంతిపూలు సాగు చేసేవారు. కందికే ఆశించిన తెగుళ్ల మిగతా పంటల పై ప్రభావం చూపడంతో కంది సాగుపై ఆసక్తి పూర్తిగా తగ్గిపోయింది. గతంలో 10 గ్రామంలో 100 ఎకరాలకు పైగా కంది సాగు చేపట్టేవారు. మండల స్థాయిలో 10 ఎకరాళ్ళ లో కూడా కంది సాగు చేపట్టడం లేదు. కంది సాగు చేసినప్పుడు ప్రతి రైతు ఇంట్లో కందులు పుష్కలంగా ఉండేవి. నేడు మార్కెట్లో, కిరాణా దుకాణాల్లో, కేజీ కందిపప్పు 160 రూపాయలకు కొనుగోలు చేసుకుని వస్తున్నారు. గ్రామీణ ప్రాంతం సైతం కూడా దుకాణాల్లో కందిపప్పును కొనుగోలు చేస్తున్నారు. రైతుల ఇళ్లల్లో పండిన కందులను బంధువులు కూడా పంపించేవారు.

నాసిరకం విత్తనాలతో నష్టాలు

మేలైన కంది విత్తనాలు రైతులకు అందుబాటులో లేకుండా పోయింది రైతుల పండించిన పంటల్లో కొంతమేర విత్తనాలను ఉంచుకొని వాటిని తదితర ఏడాది లంగా వాడుకునేది క్రమేపి కంది సాగు తగ్గిపోవడంతో విత్తనం కూడా కరువైంది. నాణ్యమైన కంది విత్తనాలు కేజీ 600 పైగా ధర పలుకుతుంది వస్తున్న విత్తనాలు నాశరకంగా ఉండటంతో కాపు సరిగా కాయక రైతులు వరంగల్ నష్టపోతున్నారు కంది సాగును ప్రోత్సహించడంతో వ్యవసాయ శాఖ తరపున హైబ్రిడ్ కంది విత్తనాలు అందించి పంటలను ప్రోత్సహించాలని మండల రైతులు కోరుతున్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు




మోపిదేవిలో...



మొవ్వలో...

ప్రజాశక్తి-మోపిదేవి : పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలను బుధవారం మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జ్ ఎంపీడీవో కమ్మిలి బాలా త్రిపుర సుందరి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మోపిదేవి ఎంపీపీ రావి దుర్గ వాణి, సర్పంచ్ నందిగం మేరీ రాణి, కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, ఎంపీటీసీ సభ్యులు సనక రమేష్ బాబు, నాగాయతిప్ప సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశంపు హాల్లో గురువారం పంచాయత్ రాజ్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి. విజయ సారథి, ఏవో ఇమ్రాన్, పంచాయతీరాజ్ ఎఇ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** పంచాయతీల అభివద్ధి తోనే దేశం అభివద్ధి చెందుతుందని ఎంపీపీ వడ్లమూడి సరోజినీ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ జాతీయ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను దుశ్శాలవాలతో సత్కారం చేశారు.**ప్రజాశక్తి మొవ్వ :** మండల కేంద్రమైన మొవ్వ గ్రామ పంచాయతీలో నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి కేవీ సోమేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఏ కళ్యాణి పాల్గొన్నారు.**ప్రజాశక్తి ఘంటసాల :** మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు మండల పరిషత్ అధ్యక్షులు వేమూరి రజిని కుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఘంటసాల మండల పరిధిలోని ఎంపీటీసీలకు శాలువాలతో సత్కరించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి డి సుబ్బారావు, ఈఓఆర్డి కే వెంకటేశ్వరరావు పాల్గొనారు.



ఉంగుటూరులో...

స్పౌజ్ పెన్షన్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ 2023వ సంవత్సరం డిసెంబర్ ఒకటి నుంచి పొందుతూ 2024 సంవత్సరం అక్టోబర్ 31 వరకు తీసుకొంటూ చనిపోయిన వారి భార్యలకు స్పౌజ్ పెన్షన్ దరఖాస్తు దాఖలు చేసుకోవచ్చునని ఎంపీడీవో జే విమాదేవి పేర్కొన్నారు. ఆమె గురువారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ఈ విధమైన పెన్షన్లు ఆన్లైన్ చేసే ప్రొవిజన్ ప్రభుత్వం కల్పించిందని, ప్రస్తుతం పెన్షన్స్ ఏ విధంగా అప్రూవ్ చేస్తున్నారో ఈ పెన్షన్స్ కూడా అలానే చేయాలని ఆమె సిబ్బందికి సూచన ఇచ్చారు. పెన్షన్ పొందుతూ మరణించిన వారి భార్యలకు మాత్రమే చేసుకోవడానికి అర్హులని స్పష్టం చేశారు. పెన్షన్ రాకుండా చనిపోయిన భర్త కుటుంబానికి కొత్తగా వితంతువు పెన్షన్ అప్లై చేసుకోవడానికి అవకాశం రాలేదని ఆమె స్పష్టం చేశారు.



గోళ్ళ నాగేశ్వరరావుకు పేర్ని నాని నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : గుండెపోటుతో మృతి చెందిన వైసిపి నాయకులు గోళ్ళ నాగేశ్వరరావు మృతికి వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి పేర్ని నాని సంతాపం తెలిపారు. గురువారం రెండో వార్డ్ లోని నాగేశ్వరావు ఇంటి వద్ద వారి పార్థవదేహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా పామర్రు మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ కూడా నాగేశ్వరరావుకు సంతాపం తెలిపారు. కా గా అవనిగడ్డ కు చెందిన వైసిపి యువనేత బడే గౌతం నాగేశ్వరరావు పార్ధవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నేత్రాలు దానం : గోళ్ళ నాగేశ్వరరావు నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు దానం చేశారు. వైసీపీ నేత కడవకొల్లు నరసింహారావు సూచనలతో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సహకారంతో నాగేశ్వరరావు పిల్లలు అశ్విని కుమార్ రాధిక తండ్రి నేత్రాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీనితో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచి మహేష్ నేత్రాలు సేకరించారు.

నేడు ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రజావేదికలో నియోజక వర్గానికి సంబంధించి ప్రజా సమస్యలు వినతిపత్రాలు, ఫిర్యాదులు స్వీకరించి అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు తప్పనిసరిగా వారి ఆధార్ నంబర్, మొబైల్ నెంబర్ సమర్పించే వినతి పత్రంలో నమోదు చేయాలని పేర్కొన్నారు.

స్పోర్ట్స్ మీట్ ముగింపు

ప్రజాశక్తి - గుడివాడ : నిత్యం పని ఒత్తిడిలో ఉండే పంచాయతీ రాజ్ ఉద్యోగులకు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ పెట్టి ఉత్సాహం నింపిన కష్ణా జిల్లా పంచాయతీ అధికారి అభినందనీయులని ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంను పురస్కరించుకొని గత మూడు రోజులుగా జరుగుతున్న పిఆర్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో యలవర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారి సంపత్ కుమారి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో గుడివాడ ఎంపిడిఓ బివై విష్ణు ప్రసాద్, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, మచిలీపట్నం డివిజినల్ పంచాయతీ అధికారి(ఇంచార్జి) అప్పల నర్సమ్మ, పి.డి జ్యోతి, ఈఓ పిఆర్ అండ్ ఆర్డీలు శైలజా కుమారి, వెంకటేశ్వరమ్మ ఇతర అతిధులను సత్కరించారు.

ఘనంగా ఇంగ్లీషు భాషా దినోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : అంతర్జాతీయ ఇంగ్లీష్ భాషా దినోత్సవం సందర్భముగా స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో జరిగిన కార్యక్రవంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.జె.స్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ డిగ్రీతో పాటుగా స్పోకెన్ ఇంగ్లీష్‌లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఉపాధికి గ్యారెంటీ లభిస్తుందని తద్వారా విదేశాలలో ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల పాలక వర్గ అధ్య క్షులు ఎల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంటు కె.యస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కళాశాల పాలకవర్గ సభ్యులు



సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలోని 34 మంది. లబ్ధిదారులకు రూ 20,86,077 సీఎంఆర్ఎఫ్ చెక్కు లను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పంపిణీ చేశారు. గురువారం అవనిగడ్డ లోని తమ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయని ద్వారా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఈ సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక రైల్వే స్టేషన్లో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎం.సి.హెచ్. నారాయణరెడ్డి మామ మునగాల తిరుపతి రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కూలింగ్, మినిరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, చలువాది వెంకట మోహన్ రావు, బొగ్గవరపు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



పదో తరగతి విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం : ఈ ఏడాది పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో సత్తా చాటిన బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని వాణి విద్యానికేతన్ , గీతాంజలి , జడ్పీ హై స్కూల్ విద్యార్థులను గ్రామ అభివద్ధి కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సత్కారించారు. మండలంలో మొదటి , ద్వితీయ స్థానాలు నిలిచిన వాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు షేక్ జలీల హా (590) మండలంలో ద్వితీయ స్థానం సాధించిన జీ. శావ్యశ్రీ (589) గీతాంజలి స్కూల్ విద్యార్థి జహ్నవి దేవి (587) ప్రభుత్వ పాఠశాల్లో అత్యధిక మార్కులు సాధించి మండలం ఫస్ట్ వచ్చిన వీరవల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు హేమంత్ సాయి(580), సిహెచ్ సునీత (572) అలుగుల మహిమకాంక్ష (563) పాటు స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ , మన్మోహన్ , జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయరాలు నిర్మలకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కారించారు. సర్పంచ్ పిల్లా రామరావు, సొసైటి బ్యాంకు మాజీ అధ్యక్షుడు లంక సురేంద్ర మోహన బేనర్జి, గ్రామ అభివద్ధి కమీటి అధ్యక్షుడు గుండపనేని ఉమావరప్రసాద్, మాజీ సర్పంచ్ పిల్లా రామరావు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాన్ స్పౌజ్ ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయాన్ని సవరించి ప్రత్యేక పాయింట్లు కల్పించాలని ఎన్ఎస్‌టి ఎఫ్ నాయకులు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్కు వినతిపత్రం అందజేశారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కు నాన్ స్పౌజ్ టీచర్స్ ఫెడరేషన్ నేతలు వినస పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం బదిలీల్లో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులు అయితే ఐదు అదనపు పాయింట్లు కేటాయిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రిఫరెన్షియల్ కేటగిరిలో ఉన్నవారికి కూడా ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు కానీ భార్య లేదా భర్తలో ఒక్కరే ఉద్యోగి అయిన నాన్ స్పౌజ్ ఫీచర్స్ మాత్రం ఎలాంటి ప్రత్యేక ప్రయోజనాలు లేకుండా దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకు రాలు ఎన్ సుధారాణి, సంఘ నాయకులు ఏ ఎస్ ఎస్ ఎస్ వి కుమార్, ఎం శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు లేవు

- నాయకుల వద్ద ఉపాధి కార్మికుల ఆవేదన

ప్రజాశక్తి మొవ్వ : మొవ్వ మండలం పెడసనగల్లు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మండల నాయకులు పెడసనగల్లు గ్రామంలో ఉపాధి హామీ కార్మికులను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఇంతవరకు ఇవ్వలేదని, మంచినీళ్ల ఇవ్వట్లేదని, తమ గ్రామంలో గత సంవత్సరం 30 రోజులు మించి పని చూపలేదని, పనిచేసిన కొద్దిమందికి తక్కువ వేతనాలు వస్తున్నాయని కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి నారాయణరావు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, టెంటు, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, సిహెచ్ సుబ్రహ్మణ్యం, పామర్తి శ్రీనివాసు, సముద్రుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నాయకులకు సమస్యలు తెలుపుతున్న కార్మికులు

ఉగ్రవాదంపై ఐక్యంగా పోరాడాలి

పహల్గాం ఘటనపై కొవ్వొత్తుల ప్రదర్శనలు, నిరసన ర్యాలీలు

ప్రజాశక్తి-విజయవాడ: దేశ సమగ్రత, సమైఖ్యత కోసం మతాలకతీతంగా భారతీయులందరూ కలిసి ఉగ్రవాదంపై పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల మారణకాండను ఖండిస్తూ మతసామరస్యాన్ని కాపాడాలని కోరుతూ విజయవాడ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక లెనిన్ సెంటర్ నుంచి బీసెంట్ రోడ్డు వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని భారతీయులందరూ ఐక్యంగా ఎదుర్కోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత వారం రోజుల నుంచి పాకిస్తాన్ సైన్యాధికారి, కొన్ని ఉగ్రవాద చర్యలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నా వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందారో దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యాత్రికులకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. ఉగ్రవాదానికి మతం ఉండదని, పహల్గాంలో హిందూ, ముస్లీం అనే తేడా లేకుండా చంపేశారని అన్నారు. అత్యంత ఘోరమైన, దారుణమైన ఇటువంటి ఉగ్రవాదుల సంఘటలను కూడా రాజకీయ లబ్ది కోసమో, రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసమో అధికారంలో ఉన్న వారు వాడుకోవడానికి చూడటం క్షంతవ్యం కాదన్నారు. దేశ ప్రజలను రక్షించడానికి కేంద్ర బలగాలను ఉపయోగించుకోలేని బిజెపి ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణిచివేయడానికి ఉపయోగిస్తుందని విమర్శించారు. ఐక్యంగా ఉండాల్సిన దేశంలో నేడు మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడులను పసిగట్టడంలో నిఘా విభాగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పహల్గాం ఘటనను వేరే వైపు మళ్లించి రాజకీయంగా లబ్దిపొందాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తే ప్రతి ఒక్కరూ ఖండిచాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె శ్రీదేవి, పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, పి కృష్ణ, నాయకులు కె రమణ, చింతల శ్రీను, బి చిన్నారావు, ఎం కొండారెడ్డి, కె దుర్గారావు, బిలక్ష్మణ, వై సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, నాయకులు పి దుర్గాంబ, భాస్కరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు నిరసన

నందిగామ: ఉగ్రదాడిని నిరసిస్తూ నందిగామలో న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. దేశ సమగ్రత సమైక్యతను కాపాడాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నండ్రు బాబు విద్యాసాగర్, జనరల్ సెక్రెటరీ అద్దంకి మణిబాబు, జాయింట్ సెక్రెటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, ట్రెజరర్ స్టాలిన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాస్తాల చరణ్ సీనియర్ న్యాయవాదులు కన్నెగంటి జీవరత్నం, కొనకంచి శ్రీనివాసరావు చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అలాగే గురువారం రాత్రి న్యాయవాదులు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి నాగేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, శ్యామల నరసింహ రెడ్డి, గోనెల వెంకటేశ్వర్లు, వంగల నరసింహరావు, రావూరి ప్రసాద్, ఎం ఆంజనేయులు, కె ప్రతాప రెడ్డి, చిన్న గాంధీ, ఓర్సు గురువులురాజు, అంకమ రాజు, దాసరి కష్ణ, ఉమామహేశ్వరరావు, మహంతి తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన ఇంచార్జీ అక్కల గాంధీ, కొండపల్లి మున్సిపాలిటీ జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి సురేష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్:** ఉగ్రవాద దాడులను ఖండిస్తూ సిఐటియు పశ్చిమ నగర్ కమిటీ ఆధ్వర్యంలో క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. చిట్టూరు కాంప్లెక్స్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ ఈ సంఘటను ఆసరా చేసుకుని కొంతమంది మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ ప్రజల ఐక్యతకు విఘాతం కల్పిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద శక్తులతో లాలూచీ పడకుండా దేశ ప్రజలందరి ఐక్యతను పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు జి వెంకట్రావు, ఉపాధ్యక్షులు వి సాంబశివరావు, యూనియన్ నాయకులు నాగరాజు, నరసరావు, దుర్గ, అప్పల నరసింహ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఖాదర్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదిలక్ష్మి, ఈవి నారాయణ, కొండారెడ్డి, రాజు, వెంకటరత్నం, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వన్‌టౌన్‌లో...


నందిగామలో...


జగ్గయ్యపేటలో...



ఇబ్రహీంపట్నంలో...



సిపిఐ ఆధ్వర్యంలో...


విద్యార్థినికి స్వీట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

జడ్‌పి విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల విడుదల చేసిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో పాఠశాలలో మొదటి ర్యాంక్ సాధించిన సయ్యద్ అజీమా భాను 572, ద్వితీయ ర్యాంక్ సాధించిన జుజ్జువరపు రోహిత 535 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎం.వాణి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం గురువారం ప్రధమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్వీట్లు పంచి అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో మొత్తం 82 మంది పరీక్షలు రాయగా 74 మంది (90.24 శాతం) ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. రానున్న కాలంలో తమ పాఠశాల వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండలంలోని ముచ్చినపల్లి పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలో స్థానిక నాయకులు రైతులతో కలిసి



కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సుశీలాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన సన్న, లావు వడ్లకు క్వింటాలుకు రూ.2320 మద్దతు ధర అందిస్తామని, తేమ 17 శాతం ఉండాలని 17 శాతం కంటే ఎక్కువగా ఉంటే కటింగ్ ఉంటుందని కావునా రైతులు ధాన్యన్ని ఆరబెట్టుకొని పూర్తి మద్దతు ధర పొందాలని రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మిన 48 గంటల లోపు రైతులు ఖాతాలో సొమ్మును జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెళ్ల చెన్నకేశవరావు, సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ మారయ్య, ఆర్ఐ పుల్లయ్య, డీసీఎంస్ టిఎ రామారావు, పిచ్చియ్య పాల్గొన్నారు.

ఎవిఆర్‌పిఎం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నందిగామ: పదో తరగతి పరీక్షల్లో నందిగామ



శ్రీరామకృష్ణ ఎవిఆర్‌పిఎం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ దుర్గాదేవి, డైరెక్టర్ పూర్ణేష్ తెలిపారు. షేక్ అలీ అక్బర్ 589, సిహెచ్ వినీషా 583, బి.మణికంఠ 575 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

అభివృద్ధి పనులపై తీర్మానం

ప్రజాశక్తి-విస్సన్నపేట: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా విస్సన్నపేట గ్రామ సచివాలయంలో గ్రామ



సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు అధ్యక్షతన గురువారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించి తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, వైసిపి విస్సన్నపేట పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, పంచాయతీ కార్యదర్శి స్వాతి పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పంట నష్టపోయిన కొటికలపూడి గ్రామ మొక్కజొన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్యూమరేషన్ చేసి రూ.75 వేలు నష్టపరిహారం ఎకరాకు ఇవ్వాలని ఎపి రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై నేటికీ వ్యవసాయ శాఖ అధికారులు స్పందించకపోవడం, మరోవైపు విద్యుత్తు శాఖ అధికారులు విద్యుత్ సర్క్యూట్ని కాదనే పేరుతో తప్పుదోవ పట్టించడం రైతులను మోసం చేయటమే అన్నారు. సుమారు 25 ఎకరాల్లో మొక్కజొన్న పంట దగ్ధమైందని తెలిపారు. కొటికలపూడి గ్రామంలో గురువారం విద్యుత్ సర్క్యూట్‌కి దగ్ధమైన మొక్కజొన్న పంటను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఇప్పటికే వరదల వల్ల రైతులు గత సంవత్సరంలో పంట పొలాలు నష్టపోయారని, మళ్లీ విద్యుత్ సర్క్యూట్తో మరింత నష్టం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎన్ ఆంజనేయులు, ఆర్ గాలీబ్, బి తిరుపతిరావు, కోటేశ్వరరావు, ఏసోబు, సిఐటియు నాయకులు విఠల్ రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు ఆంజనేయులు తదితరులు

పిచ్చికుక్క స్వైరవిహారం : ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో బుధవారం పిచ్చికుక్క కరవడంతో ఐదుగురు గాయాలపాలయ్యారు. గ్రామానికి చెందిన చిట్టిపోలు వెంకటేశ్వర్లు, షేక్ బీబి, బోయిన పుల్లారావు, చిధిరాల మంగమ్మ, షేక్ ఇమ్రాన్‌లను కరవడంతో గాయాలపాయాలయ్యారు. గాయపడ్డ క్షతగాత్రులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. క్షతగాత్రులు వారి ఇళ్ల వద్ద ఉండగా అటుగా వెళుతూ కుక్క కరిచినట్లు బాధితులు తెలిపారు. గ్రామంలో ఒకపక్క కోతులతో ఇబ్బందులు పడుతున్న తమకు కుక్కలు బెడద మరీ ఎక్కువైందని వాపోయారు. ఎన్నోసార్లు గ్రామంలో కోతులు, కుక్కలు సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులు, కుక్కల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వైకుంఠరావుకు పరామర్శ

ప్రజాశక్తి-వత్సవాయి: భీమవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొత్త వైకుంఠరావు భార్యతో కలిసి ఫంక్షన్‌కు వెళ్తుండగా గోపినేనిపాలెం - మక్కపేట గ్రామాల వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.